వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 6 జనవరి, 2024



## మంచు కుటుంబం నుంచి నట వారసుడు.. 'కన్నప్ప'తో తెరంగేట్రం

మంచు కుటుంబం నుంచి మరొకరు వెండితెరకు పరిచయమవుతున్నారు. మోహన్‌బాబు మనవడు.. విష్ణు కుమారుడు అవ్రామ్ మంచు తెరంగేట్రం చేయనున్నాడు. ఈ విషయాన్ని 'కన్నప్ప' టీమ్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. దీంతో నెటిజన్లు 'ఆల్ ది బెస్ట్' చెబుతున్నారు. తన కుమారుడి సినీరంగ ప్రవేశాన్ని ఉద్దేశిస్తూ విష్ణు పోస్ట్ పెట్టారు. "ఒక కొత్త తరాన్ని వెండితెరకు పరిచయం చేస్తున్నందుకు ఎంతో థ్రిల్‌గా ఉంది. అవ్రామ్ 'కన్నప్ప'తో సినిమాటిక్ యూనివర్స్‌లో అడుగుపెడుతున్నాడు. మా కుటుంబం నుంచి మరో అద్భుతమైన తరం మిమ్మల్ని అలరించేందుకు సిద్ధమైంది. మా కుటుంబ కీర్తిని అవ్రామ్ మరింత ముందుకు తీసుకెళ్లనున్నాడు" అని రాసుకొచ్చారు. 'కన్నప్ప' విషయానికొస్తే.. విష్ణు కలల ప్రాజెక్ట్‌గా ఇది రూపొందుతోంది. 'మహాభారత్' సిరీస్‌కు దర్శకత్వం వహించిన ముఖేష్ కుమార్ సింగ్ దీన్ని తెరకెక్కిస్తున్నారు.

## స్నేహానికి అద్దంపట్టే నా సామిరంగ



నాగార్జున సంక్రాంతి కోడిపుంజు 'నా సామిరంగ'పై రోజురోజుకీ అభిమానుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. చాలాకాలం తర్వాత నాగ్ పూర్తిస్థాయి మాస్ పాత్ర చేయడంతో అభిమానులు సినిమాకోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. దర్శకుడు విజయ్ బిన్నీ వినూత్నమైన కాన్సెప్ట్‌తో సినిమాను తెరకెక్కించినట్టు చిత్రబృందం చెబుతోంది. ఇప్పటివరకూ విడుదలైన పాటలు యువతరాన్ని బాగా ఆకట్టుకున్నాయి. శుక్రవారం 'దేవుడే తన చేతిలో..' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఎం.ఎం.కీరవాణి రాసి స్వరపరిచిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. నాగార్జున, అల్లరి నరేశ్ పాత్రల స్నేహాన్ని అద్దంపట్టేలా ఈ పాటను చిత్రీకరించడం జరిగిందని, స్నేహం గొప్పతనం తెలిసేలా కీరవాణి సాహిత్యం సాగిందని వారు అన్నారు. అశికా రంగనాథ్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో రాజ్‌తరుణ్, మిర్నామీనన్, రుక్సార్ థిల్లాన్ ఇతర తారాగణం కాగా, ఈ చిత్రానికి రచన: ప్రసన్నకుమార్ బెజవాడ, కెమెరా: శివేంద్ర దాశరథి.



## కత్తి లాంటి చూపుతో కవ్వించింది జాన్వీ కపూర్

సోషల్ మీడియాను వేడెక్కించడంలో జాన్వీది ప్రత్యేక శైలి. ఎప్పటికప్పుడు హాట్ లుక్స్ షేర్ చేస్తూ పిచ్చెక్కించే ఈ బ్యూటీ.. ఇప్పుడు గోవింద నామస్మరణం చేస్తూ శారీలో కనిపించి స్పెషల్ గా అట్రాక్ట్ చేసింది. ఈ మేరకు జాన్వీ పోస్ట్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాను వేడెక్కించడంలో జాన్వీది ప్రత్యేక శైలి. ఎప్పటికప్పుడు హాట్ లుక్స్ షేర్ చేస్తూ పిచ్చెక్కించే ఈ బ్యూటీ.. ఇప్పుడు గోవింద నామస్మరణం చేస్తూ శారీలో కనిపించి స్పెషల్ గా అట్రాక్ట్ చేసింది. జాన్వీకపూర్ శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా దిగిన పలు ఫొటోలను తాజాగా ఆమె ఇన్‌స్టాలో షేర్ చేశారు. "2024 మొదలైందని ఇప్పుడు అనిపిస్తుంది. గోవిందా.. గోవిందా" అని పోస్ట్ పెట్టారు.



## ఆ విషయాలు రహస్యంగా ఉంచాను

తాను ఇంకా డిప్రెషన్‌లోనే ఉన్నట్లు నటి ఇలియానా చెప్పారు. బిడ్డ పుట్టాక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న ఆమె.. ఓ ఇంటర్వ్యూలో తన పరిస్థితిని వివరించారు.

"ప్రసవానంతరం కొందరు డిప్రెషన్‌లోకి వెళ్తారన్నది వాస్తవం. నేను కూడా అలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాను. గదిలో నుంచి బయటకు వచ్చేదాన్ని కాదు. ఇప్పటికీ డిప్రెషన్‌లోనే ఉన్నాను. అయితే.. నాకు కుటుంబసభ్యుల నుంచి మద్దతు లభించింది. వాళ్లు ఏ కష్టం కలగకుండా చూసుకున్నారు. ఇంత మంచి భాగస్వామి దొరికినందుకు చాలా ఆనందంగా ఉంది" అని చెప్పారు. "నా ప్రియుడి గురించి మొదటిసారి చెప్పగానే.. కొందరి మాటలు నన్ను బాధించాయి. అందుకే చాలా రోజులు ఆ విషయాలు రహస్యంగా ఉంచాను. నా కుటుంబం, ప్రియుడి గురించి మాట్లాడితే నాకు నచ్చదు. అలాంటి వాళ్లకు దూరంగా ఉంటాను" అని ఇలియానా చెప్పారు. ఇక తెలుగులో 'పోకిరి', 'రాఖీ', 'జల్సా', 'కిక్' వంటి సినిమాలతో ఇలియానా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. గత ఏడాది ఆగస్టు 1న మగబిడ్డకు జన్మనిచ్చారు. తనకు 'కోవా ఫీనిక్స్ డోలన్' అని పేరు పెట్టారు.

## 'హనుమాన్'కు థియేటర్లు లేకుండా చేస్తున్నారు: నట్టికుమార్ ఆరోపణ



సినిమా టికెట్ ధరల పెంపు, బాక్సాఫీస్ వద్ద సంక్రాంతి పోటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు నిర్మాత నట్టికుమార్. అగ్ర నిర్మాతల చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు కల్పించి.. ప్రజలను వినోదానికి దూరం చేయొద్దని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు టికెట్ ధరలు పెంచారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా టికెట్ ధరలు పెంచితే సినీ పరిశ్రమ దెబ్బతింటుందని పేర్కొన్నారు. పాలకులు మారినా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. దీనివల్ల ప్రజాపాలనకు అర్థం లేకుండా పోతుందన్నారు. సంక్రాంతికి విడుదలయ్యే సినిమాలకు టికెట్ ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రేక్షకులు వినోదానికి దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు సినీ పెద్దలు 'హనుమాన్' చిత్రానికి థియేటర్లు లేకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని చిన్న నిర్మాతలను ఆదుకోవాలని కోరారు.

## ఫిబ్రవరి 9న 'ఈగల్' విడుదల

రవితేజ నటించిన తాజా చిత్రం 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. సంక్రాంతి రేసు నుంచి ఈ సినిమా వైదొలగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'ఈగల్' కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ చిత్రబృందం శుక్రవారం ఓ పోస్ట్ పెట్టింది. "బాగు కోసం బరిలో రద్దీ తగ్గించాం. మొండోడి మనసు పుట్ట తేనె. సంక్రాంతి బరి నుంచి 'ఈగల్'ను ఫిబ్రవరికి తీసుకొచ్చాం. అందరూ చూడాల్సిన జనరంజక చిత్రం ప్రదర్శించడానికి అంతే మొత్తంలో థియేటర్లు కావాల్సి ఉంటుంది. దర్శకుడు, టీమ్ పనిని ప్రేక్షకులు చూసి మెచ్చుకోవడానికి ఇరుకులేని వేదిక, సమయం కావాలి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నాం. మారింది తేదీ మాత్రమే మాసోడి మార్క్ కాదు" అని ట్వీట్ చేసింది. ఫిబ్రవరి 9న 'ఈగల్'ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.



## ఆయనతో పోటీపడాలనే ఆలోచనలు నాకు లేవు: తేజ సజ్జా



ప్రస్తుతం సోషల్ మీడియాలో సంక్రాంతికి విడుదల కానున్న సినిమాల గురించే చర్చ జరుగుతోంది. అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు నటించిన 'గుంటూరు కారం'తో పాటు యంగ్ హీరో తేజ సజ్జా ప్రాజెక్ట్ 'హను-మాన్' విడుదల కానుంది. దీంతో వీళ్లిద్దరి మధ్య పోటీ నెలకొందంటూ నెట్టింట కామెంట్లు వినిపిస్తున్నాయి. దీనిపై తేజ మాట్లాడారు. "హను-మాన్' చిత్రం 'గుంటూరు కారం' మూవీకి పోటీగా రావడం లేదు.. దానితో పాటు వస్తుందంతే. ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగించడం కోసం పోటీ అంటూ వార్తలు రాస్తున్నారు. కానీ, అలాంటి వాటి వల్ల నా గురించి కొందరు నెగెటివ్‌గా ఆలోచిస్తున్నారు. సినిమాను ఎప్పుడు విడుదల చేయాలనేది నా చేతిలో లేదు. ఆయనతో పోటీ పడుతున్నానంటూ వస్తోన్న వార్తలు చూస్తుంటే నాకు కామెడీగా అనిపిస్తోంది. చిన్నప్పుడు ఆయన సినిమాల్లో చేశాను. ఆయన నన్ను వాళ్ల ఇంట్లో మనిషిగా చూస్తారు. ఆయనతో పోటీపడాలనే ఆలోచనలు లేవు. ప్రేక్షకులను అలరించడమే నటీనటుల లక్ష్యం" అని చెప్పారు.

## బ్రహ్మా రాక్షసుడు వచ్చేసాడు..

టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా.. అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఒక నిమిషం పాటు ఉన్న ఈ టీజర్ అసలు కథ గురించి ఏమాత్రం హింట్ ఇవ్వకుండా ఆసక్తికరమైన విజువల్స్‌తో సాగింది. ముఖ్యంగా టీజర్‌లో వచ్చే యదా యదా హి ధర్మస్య.. 'పవిత్రాణాయ సాధూనాం.. అంటూ వచ్చే శ్లోకాలు అభిమానులకు గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మరోవైపు ఈ రాక్షసులను.. వేటాడే బ్రహ్మ రాక్షసుడు వచ్చేసాడు అంటూ గోపీచంద్ ఎద్దుపై ఎంట్రీ ఇవ్వడం టీజర్‌కే హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమాలో గోపీచంద్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తుండగా.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు.



## విదేశాల్లో ఉండటంతో చివరిచూపు దక్కలేదు!

కోలీవుడ్ నటుడు, డీఎండీకే అధ్యక్షుడు విజయకాంత్ ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే! శుక్రవారం సూర్య ఆయనకు నివాళులర్పించారు. షూటింగ్ కారణంగా విదేశాల్లో ఉండటంతో విజయకాంత్‌కు తుది నివాళి అర్పించేందుకు సూర్య రాలేకపోయారు. గురువారం చెన్నైకు చేరుకున్న ఆయన.. విజయకాంత్ సమాధి వద్ద అంజలి ఘటించారు. 'కెప్టెన్'ను గుర్తు చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. "విజయకాంత్ నాకు పెద్దన్నతో సమానం. ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. కెరీర్ ఆరంభంలో నాలుగు సినిమాల్లో నటించినప్పటికీ నాకు ఎలాంటి గుర్తింపు రాలేదు. అలాంటి సమయంలో 'పెరియన్నా' కోసం తొలిసారి విజయకాంత్‌తో కలిసి వర్క్ చేశా. సెట్‌లో ఆయనతో కలిసి భోజనం చేశా. డ్యాన్స్, ఫైట్ బాగా చేయాలంటూ ఎంతో ప్రోత్సహించేవారు. ఆయన నాలో స్ఫూర్తి నింపారు. అందరితో ఎంతో చక్కగా మాట్లాడేవారు. ఆయన మరణం చిత్రపరిశ్రమకు తీరని లోటు" అని సూర్య పేర్కొన్నారు. ప్రస్తుతం సూర్య కంగువా చిత్రంతో బిజీగా ఉన్నారు. శివ ఈ చిత్రానికి దర్శకుడు. సూర్య పుట్టినరోజున విడుదల చేసిన ఓ ట్రెండ్ సెట్ చేసిన సంగతి తెలిసిందే!

